ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.12.2024 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ వ్యాప్తంగా రవాణా కనెక్టివిటీ పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోది చెప్పారు.
2. క్షయ వ్యాధి వ్యాప్తి మరణాలకు సంభండించిన సవాళ్లపై అవగాహన కల్పించేందుకు 100 రోజుల ప్రచార కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ, సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈరోజు హరియణాలోని, పంచ్ కులలో ప్రారంభిస్తారు.
3. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ రేపటి నుంచి రష్యా లో పర్యటిస్తారు.
4. భారత ఆస్ట్రేలియా జట్ల మధ్య అడిలైడ్ లో జరుగుతున్న రెండో క్రికెట్ టెస్ట్ లో ఈవేళ రెండో రోజున భోజన విరామ సమయానికి ఆస్ట్రేలియా 4 వికెట్ల నష్టానికి 194 పరుగుల తో బ్యాటింగ్ చేస్తోంది.

**PM-DELHI METRO:** దేశవ్యాప్తంగా కనెక్టివిటీ పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు చెప్పారు . ఢిల్లీ మెట్రోలో రితాల కుండలి కారిడార్ లో నాలుగో విడతకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇవ్వడం వల్ల ఢిల్లీ, హర్యానా మచ్చ ప్రయాణం మరింత సులువుగా జరుగుతుందని ఆయన ఈరోజు సోషల్ మీడియాలో తెలియచేశారు. ఢిల్లీ మెట్రో నాలుగో దశకు కేంద్ర క్యాబినెట్ నిన్న ఆమోదం తెలియచేసింది. రానున్న నాలుగు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది.

**NSD**

**PM - CABINET KENDRA VIDYA:**

దేశ వ్యాప్తంగా 85 కొత్త కేంద్రీయ విద్యాలయాలను ప్రారంభించడంతో పాటు కర్ణాటకలోని శివమొగ్గలో ఇప్పటికే ఉన్న కేంద్ర విద్యాలయాన్ని అన్ని తరగతుల్లో రెండు అదనపు విభాగాలను ఏర్పాటు

చేయడానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇందుకోసం 5 వేల 872.08 కోట్ల రూపాయల నిధులు అవసరం అవుతాయి. నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశం అనంతరం సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... ఈ కొత్త కేంద్రీయ విద్యాలయాలను ప్రారంభించడం వల్ల దేశ వ్యాప్తంగా 82 వేల 560 మంది విద్యార్థులకు సరసమైన, నాణ్యమైన విద్యను పొందే అవకాశం లభిస్తుందన్నారు. వీటి ఏర్పాటుతో 5 వేల 388 మందికి శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు లభిస్తాయి. అలాగే నవోదయ విద్యాలయ పథకం కింద దేశంలోని పలు రాష్ట్రాల్లో కొత్తగా 28 నవోదయ విద్యాలయాలను ప్రారంభిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. దీని వల్ల 15 వేల 680 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. వీటిలో 1,316 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి . కొత్త నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు 2 వేల 360 కోట్ల రూపాయల మంజూరుకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**NSD**

**PM-BAPS:**

BAPS కార్యకర్త సువర్ణ మహోత్సవాన్ని ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు వర్చువల్ గా పాల్గొంటారు. అహ్మదాబాద్ లోని నరేంద్రమోదీ స్టేడియంలో ఈ సాయంత్రం జరిగే బోచ సన్ వాసి అక్షర్ పురుషోత్తం స్వామి నారాయణ్ సంస్థ - బాప్స్ BAPS స్వచ్ఛంద కార్యకర్తల స్వర్ణోత్సవాల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తో పాటు ఇతర మంత్రులు పాల్గొంటారు. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షకు పైగా BAPS కార్యకర్తలు పాల్గొంటారు. BAPS సేవల కార్యకర్త సువర్ణ మహోత్సవ కార్యక్రమాన్ని 2024 జనవరి 28వ తేదీన మహంత్ స్వామి మహారాజ సూరత్ లో ప్రారంభించారు. 30 దేశాలలో ఉన్న లక్షకు పైగా స్వచ్ఛంద కార్యకర్తలు ఇందులో పాల్గొంటారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ సేవలను అందిస్తున్న BAPS కార్యకర్తల సేవలను 1972లో బ్రహ్మస్వరూప్ ప్రముఖ స్వామి మహరాజ్ ప్రారంభించారు.

**NSD**

**NADDA-TB CAMPAIGN:**

క్షయ వ్యాధి వ్యాప్తి మరణాలకు సంభండించిన సవాళ్లపై అవగాహన కల్పించేందుకు 100 రోజుల ప్రచార కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ, సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈరోజు హరియణాలోని, పాంచుకులలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో హర్యానా ముఖ్యమంత్రి నాయబ్

సింగ్, హర్యానా ఆరోగ్య శాఖ మంత్రి ఆర్తి సింగ్ రావులు పాల్గొంటారు. 2018లో న్యూఢిల్లీలో జరిగిన క్షయ వ్యాధి అంతం కార్యక్రమంలో భారతదేశం నుండి క్షయ వ్యాధిని నిర్మూలించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రభుత్వం 33 రాష్ట్రాలు, కేంద్ర పాలితాలలోని 347 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. అప్పటి నుండి ప్రభుత్వం క్షయవ్యాధి నిర్మూలన నిర్ధారణ, చికిత్స సేవలను దేశ వ్యాప్తంగా అందించడానికి పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఈ 100 రోజుల అవగాహన కార్యక్రమంలో క్షయవ్యాధి నమోదు సంఖ్య, వ్యాధి నిర్ధారణ, మరణాల రేటు సంబంధించిన కీలక సూచీలను మెరుగుపరచడానికి ప్రాధాన్యత ఇస్తారు. క్షయ వ్యాధి బారిన పడే వారిని దృష్టిలో ఉంచుకొని వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు. వ్యాధి బారిన పడకుండా వారికి పోషకాహారం అందిస్తారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం NTEP కింద క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

**NSD**

## **PRESIDENT**:

ఒడిస్సా లోని మయూరి భంజ్ జిల్లాలో మూడు కొత్త రైలు మార్గాలకి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ ఉదయం శంకుస్థాపన చేశారు. 86 కిలోమీటర్ల పొడవున బోనగిరి పోసి గోరుమహిస్తాని రైలు మార్గం వల్ల మయూర్ భంజ్ జిల్లాలో కనెక్టివిటీ పెరగనుంది . ఈ ప్రాజెక్టుకు 2,549 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని సరుకు , రవాణా ప్రయాణికులకు సౌకర్యం కల్పించడం ద్వారా ప్రాంతీయ ఆర్థిక పెరుగుదలకు ఇది తోడ్పడుతుందని భావిస్తున్నారు . మరొక రైలు మార్గాన్ని 1,600 కోట్ల రూపాయల ఖర్చుతోను, మూడవ రైలు మార్గాన్ని ఝార్ఖండ్ అనుసంధానం కోసం 1,639 కోట్ల రూపాయల ఖర్చుతోను చేపట్టనున్నారు.

**NSD**

**GOOD GOVERNANCE WEEK:**

డిసెంబర్ 19 వ తేదీ నుంచి సుపరిపాలనా వారోత్సవాల్లో భాగంగా 'Prashasan Gaon Ki Ore' 'గ్రామాల దిశగా పరిపాలన' అనే దేశవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. డిసెంబర్ 24 వరకు వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల్లో పరిపాలనా వారోత్సవాలు నిర్వహిస్తారు. 700 మందికి పైగా జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలసి తాలుకా పంచాయతి సమితి కేంద్రాలను సందర్శిస్తారు. ప్రభుత్వం తాలుకా మండల స్థాయిలో

ఇటువంటి ప్రచార కార్యక్రమం చేపట్టడం ఇది మూడో సారి. ఇందులో భాగంగా ప్రజల ఫిర్యాదులు పరిష్కరించి, ప్రజా సేవలను మేరుగుపరుస్తారు. Prashasan Gaon Ki Ore ప్రచారం ద్వారా భవిష్య తరాలకు స్పూర్తి ఇచ్చే విధంగా సుపరిపాలన ఉద్యమం చేపడతారు.

**NSD**

**RAJNATH RUSSIA:**

రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ రేపటి నుంచి రష్యాలో పర్యటిస్తారు తన మూడు రోజుల పర్యటనలో భాగంగా మన రక్షణ మంత్రి రష్యా రక్షణ మంత్రి ఆంద్రీ బోలో సౌతో కలిసి భారత్ , రష్యా అంతర్ ప్రభుత్వ సైనిక సాంకేతిక సహకార కమిషన్ 21వ సమావేశానికి మాస్కోలో సహాధ్యక్షత వహిస్తారు . రెండు దేశాల మధ్య రక్షణ రంగంలో బహుళ పార్శ్వ సంబంధాలను ఇద్దరు నాయకులు సమీక్షిస్తారు. పారిశ్రామిక సహకారం సైనిక సంబంధాలు వీటిలో ఉన్నాయి. సమకాలీన ప్రాంతీయ భౌగోళిక అంశాలపై కూడా ఇద్దరు నాయకులు చర్చిస్తారు . తన పర్యటనలో భాగంగా రాజ్ నాథ్ సింగ్ భారత నౌకాదళానికి చెందిన ఆధ్యాత్మిక బహుళార్ధ క్షిపణి క్రికెట్ నౌక ఐ ఎన్ ఎస్ తుషిల్ ని కలినిన్ గ్రాడ్ లో యంత్ర షిప్ యార్డులో డిసెంబర్ 9వ తేదీన ప్రారంభిస్తారు. నౌకాదళ ప్రధాన అధికారి అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

**NSD**

**DELHI POLLUTION:**

ఢిల్లీలో వాయు నాణ్యత సూచి మళ్లీ పూర్ కేటగిరీకి దిగజారింది. ఈ ఉదయం ఏడు గంటలకు సగటున వాయు నాణ్యత సూచి 215 గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు తెలియజేసింది . నగరంలో కొన్నిచోట్ల ఏ క్యూ ఐ 300 గా నమోదైనట్లు కూడా బోర్డు వెల్లడించింది . మరోపక్క ఈ రాత్రి తెల్లవారుజామున రానున్న రెండు రోజుల పాటు ఢిల్లీ దేశ రాజధాని ప్రాంతంలో దట్టమైన పొగ మంచు అలముకుంటుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది . అస్సాం , మేఘాలయ , నాగాలాండ్ , మణిపూర్, మిజోరం , త్రిపుర , పశ్చిమ బెంగాల్లో హిమాలయ సానువుల దిగువ ప్రాంతం సిక్కిం , బీహార్ లో కూడా ఈరోజు పొగ మంచు అలుముకుంటుంది.

**NSD**

**DAY CRICKET - IND VS AUS**:

భారత ఆస్ట్రేలియా జట్ల మధ్య అడిలైడ్ లో జరుగుతున్న రెండో క్రికెట్ టెస్ట్ లో ఈవేళ రెండో రోజున

భోజన విరామ సమయానికి ఆస్ట్రేలియా 4 వికెట్ల నష్టానికి 194 పరుగుల తో బ్యాటింగ్ చేస్తోంది. అంతకు ముందు ఒక వికెట్ నష్టానికి  86 పరుగులతో ఆస్ట్రేలియా తన మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ను పునః ప్రారంభించింది. నిన్న మొదటి రోజున భారత కెప్టెన్ రోహిత్ శర్మ టాస్ గెలిచి ముందు బ్యాటింగ్ చేయాలని ఎంచుకున్నారు. ఆస్ట్రేలియా కి చెందిన మిషన్ స్టాక్ ఆరు వికెట్లు తీసుకుని భారత జట్టును 180 పరుగులకు పరిమితం చేశారు . నితీష్ కుమార్ రెడ్డి  అత్యధికంగా 42 పరుగులు చేశారు. మొదటి క్రికెట్ టెస్ట్ లో   295 పరుగుల భారీ వ్యత్యాసంతో గెలుపొందిన భారత జట్టు ఐదు మ్యాచ్ల సిరీస్ లో 1-0ఆధిక్యంలో ఉంది.

**NSD**

**PKM DP-I 07.12.2024**

**PM-DELHI METRO**

Prime Minister Narendra Modi today said that the Government is committed to improving connectivity across the country**.** In a social media post, he said that the approval of the Rithala-Kundli corridor under the fourth phase of Delhi metro will make commuting between Delhi and Haryana easier. Yesterday, the Cabinet approved the corridor under the Delhi Metro Phase-IV Project, which is scheduled to be completed in the next four years.

**<><><>SUMIT/1054HRS**

**PKM DP I 07.12.24**

**PM - CABINET KENDRA VIDYA**

Prime Minister Narendra Modi today lauded the Cabinet's decision to open 85 new Kendriya Vidyalayas (KVs) across the country. In a social media post, Prime Minister Modi said that this is another big decision taken by the government to make school education as accessible as possible. He highlighted that while this step will benefit a large number of students, it will also create many new employment opportunities.

**<><>ADARSH/1021**

**SHUKLA::AASHISH MP-I 07.12.2024**

**PM-BAPS**

Prime Minister Narendra Modi will virtually address the BAPS Karyakar Suvarna Mahotsav - the golden jubilee celebrations of BAPS volunteers this evening. Union Home Minister Amit Shah, Gujarat Chief Minister Bhupendra Patel along with the state Cabinet ministers will also be present for the golden anniversary celebration at Narendra Modi Stadium in Ahmedabad in the

evening. Our correspondent reports that the event will felicitate the service of 1 lakh BAPS volunteers, from across the globe. More from a correspondent:
**[V/C- APARNA]**

***The year-long Karyakarta Suvarna Mahotsav to honour the service of the volunteers of Bochasanwasi Akshar Purushottam Swaminarayan Sanstha BAPS was inaugurated by Mahant Swami Maharaj in Surat on January 28, 2024. The grand golden jubilee celebrations will conclude today at the Narendra Modi Stadium. More than 1 lakh volunteers from 30 countries across the world will participate in the event. The Mahotsav will showcase the contributions and sacrifices of the volunteers over the years through interactive immersive presentations, demonstrations, narrations and throwback videos. In 1972, Brahmaswarup Pramukh Swami Maharaj created an organised structure for the workers who are now involved in service work all over the world. Aparna Khunt, Akashvani News, Ahmedabad.***

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0438**
**SHUKLA MP-I 07.12.2024**
**NADDA-TB CAMPAIGN**

Union Health and Family Welfare Minister Jagat Prakash Nadda will launch a 100-day intensified campaign from Panchkula in Haryana to address the challenges of tuberculosis (TB) incidence and mortality across the country. Chief Minister of Haryana Nayab Singh and Haryana's Health Minister Arti Singh Rao will be present at the event. The initiative will be implemented across 347 districts in 33 states and union territories. It aligns with the vision of a TB-Mukt Bharat laid out by the Prime Minister Narendra Modi at the 2018 Delhi End TB Summit. Since then, critical initiatives have been launched by the programme to strengthen prevention, diagnostic, and treatment services across the country. The 100-day campaign aims to improve programme performance on key output indicators such as TB incidence rates, diagnostic coverage, and mortality rates. Some of the key focus areas of the campaign are increasing access to advanced diagnostics, targeted screening among vulnerable groups, specialized care for high-risk individuals, and provision of expanded nutritional support. This campaign underscores the government’s commitment to achieving the goal of end-TB by addressing the challenges of TB notification and mortality in India under the National TB Elimination Programme (NTEP) of the Ministry of Health and Family Welfare. The event is expected to garner attendance of other

government dignitaries, officials from the Union Health Ministry, the Haryana state government, and representatives from the civil society.

**CB/PALLAVI/0414**

**SHUKLA::HK MP-I 07.12.2024**

**PREZ-ODISHA VISIT**

President Droupadi Murmu will lay foundation stones of three new railway lines - Bangriposi to Goumahisani, Badampahad to Kendujhargarh and Budamora to Chakulia, at Bangriposi in Mayurbhanj district of Odisha this morning. The new rail lines coming under the South-Eastern Railway will connect key regions in Odisha and are expected to greatly enhance connectivity, stimulate economic growth, and improve living standards in the region. The rail projects were recently approved by the Cabinet Committee on Economic Affairs chaired by Prime Minister Narenra Modi. The President, who is on a 5-day visit to her home state Odisha since Tuesday, will return to Delhi today.

**PRAKASH DASH/ODISHA/MAIL/0724**

**GOOD GOVERNANCE WEEK**

A nationwide campaign 'Prashasan Gaon Ki Ore' will be launched on 19th of December during the Good Governance Week. The one-week programme will be held till 24th of December, covering events in all the districts across the country. In this campaign, over 700 District Collectors will be participating and officials will be visiting Tehsils and Panchayat Samiti headquarters. This is the third time, that the Government will be conducting a national campaign at Tehsil level to address public grievances and improve service delivery. Prashasan Gaon Ki Ore Abhiyaan will create a national movement for good governance that will inspire future generations.

**<><>Suparna/1137 hrs**

**RAJNATH RUSSIA**

Defence Minister Rajnath Singh will pay an official visit to Russia from tomorrow. During the three-day visit, the Defence Minister and his Russian counterpart Andrey Belousov will co-chair the 21st meeting of India-Russia Inter-Governmental Commission on Military and Military Technical Cooperation in Moscow. The two leaders will review the entire range of multi-faceted relations between the two countries in the field of defence, including military-to-military and industrial cooperation. They will also exchange views on contemporary regional and global issues of mutual

interest. As part of the visit, Mr Singh will also commission the Indian Navy's latest multi-role stealth guided missile frigate 'INS Tushil' at Yantra Shipyard, Kaliningrad on 9th of December. Chief of the Naval Staff Admiral Dinesh K Tripathi will accompany him for the commissioning ceremony. The Defence Minister will pay tributes at 'The Tomb of the Unknown Soldier' in Moscow to honour the Soviet soldiers killed during the Second World War. He will also interact with the members of the Indian community.

**<><>Suparna/1034hrs**

**SHUKLA MP-I 07.12.2024**

**DELHI POLLUTION**

The air quality in the national capital, Delhi has once again deteriorated to the poor category, with an average Air Quality Index (AQI) of 215 as of 7 AM this morning. According to the Central Pollution Control Board, some areas of the city have breached the 300 AQI levels. The AQI at Delhi's Shadipur station was recorded at 301, Anand Vihar at 299, Jahangirpuri at 264, Dwarka-Sector 8 at 244, IGI Airport at 211, Punjabi Bagh at 208, Aya Nagar at 150, and Lodhi Road at 142. The India Meteorological Department (IMD) has forecast that Delhi and the surrounding NCR are likely to experience smog and shallow fog during the night and morning hours over the next two days. An AQI between 0 and 50 is considered good, 51 and 100 satisfactory, 101 and 200 moderate, 201 and 300 poor, and 301 and 400 very poor. An AQI between 401 and 450 is considered severe.

**ADARSH/0722**

**PKM DP-II 07.12.2024**

**DAY CRICKET - IND VS AUS**

In Cricket, Australia were______for_______against India on the second day of the second test match of the Border-Gavaskar Trophy at Adelaide Oval, when reports last came in. Earlier, the Aussies resumed their first innings at the overnight score of 86 for 1 wicket, with Nathan McSweeney, 39 and Marnus Labuschagne, 23 on the crease this morning. On the day one yesterday, Indian skipper Rohit Sharma won the toss and opted to bat first. Australia's Mitchell Starc snapped up six wickets to reduce India to 180 all out. Nitish Kumar Reddy was the top scorer for India with 42 runs. The visitors are leading the five-match series 1-0 after their convincing win against Australia by 295 runs in the first Test at Perth.

<>**MAYUR/NET/0942**